1. శాతవాహనుల యుగమునందు ఖండాంతర వ్యాపారాభివృద్ధికి ఎక్కువగా తోడ్పడిన మరియు పశ్చిమ భారత దేశములో, శాతవాహనరాజ్యములోనున్న ప్రముఖ రేవు పట్టణములు ఏవి?
ఎ. సౌర్పారక బి. బార్యకచ్చ
సి. ఘంటసాల డి. ధాన్యకటకము
1. ఎ,బి,సి 2. బి,సి,డి
3. ఎ,బి 4. ఎ,డి

2. శాతవాహనుల కాలమునందు ఖండాంతర వ్యాపారము బహుముఖ వ్యాప్తినొందినది. దీని ఫలితముగా భారతదేశమునకు కలిగిన లాభము ఏమి?
1. వ్యాపారాభివృద్ధి
2. చేనేత పారిశ్రామికాభివృద్ధి
3. రోమన్ సామ్రాజ్యములోని బంగారము భారతదేశము చేరుట
4. పైన పేర్కొనబడినవన్నియు

3. శాతవాహనయుగము యొక్క ప్రాముఖ్యత ప్రాచీన భారతదేశ చరిత్రలో ఏమి?
1. ఉత్తర మరియు దక్షిణ భారతదేశముల మధ్యనున్న వేరుభావము లోపించుట
2. దక్కను పీఠభూమిపై ఆంధ్రదేశములో రాజకీయ ఐక్యత సాధించుట
3. ఉత్తర భారతదేశమునందున్న ఆర్యసంస్కృతి దక్షిణ భారతదేశమునకు ప్రసరితమగుట
4. దక్షిణ భారతదేశము ఖండాంతర వ్యాపారములో ప్రముఖ పాత్ర వహించుట
5. బౌద్ధ-వైదిక మతములకు రాజుల ప్రాపులభించుట
6. భారతదేశ చరిత్రలో భూస్వామ్య వ్యవస్థను ప్రవేశ పెట్టుట
7. బౌద్ధవాస్తు-శిల్ప-చిత్రలేఖనారంగములో నూతన ఆధ్యాయమును ప్రారంభించుట
8. పైన పేర్కొనబడినవన్నియు.

4. శాతవాహన నాణెములు ఏ లోహములో ఎక్కువగా ముద్రించబడినవి?
1. బంగారము 2. వెండి
3. సీసము 4. తగరము

5. శాతవాహనులు విద్యావ్యాప్తికి సహకరించిరి. ఆ విద్యా సంస్థలకు ఏమనిపేరు?
1. సంఘములు 2. శ్రేణికలు
3. ఘటికలు 4. గచ్చులు

6. గుణాఢ్యుడు బృహత్కథను రచించెను. దీనికి మూలాధారము సోమదేవుడు రచించిన గ్రంథము. దాని పేరేమి?
1. కల్పసూత్రములు
2. బృహత్కథామంజరి
3. కథాసరిత్సాగరము
4. లీలావతీ పరిణయము

7. బృహత్కథామంజరిని రచించినదెవరు?
1. గుణాఢ్యుడు 2. సోమదేవుడు
3. హాలుడు 4. క్షేమేంద్రుడు

8. శాతవాహన యుగానంతరము ఆంధ్రప్రదేశములో రాజకీయ రంగములో వచ్చిన మార్పులేవి?
ఎ. రాజకీయ అనైక్యత
బి. సామంతుల విజృంభణ
సి. రాజకీయ అరాచకము
డి. కొత్త సామ్రాజ్య ఆవిర్భావన
1. ఎ,బి,సి 2. ఎ,బి
3. బి,సి,డి 4. సి,డి

9. ఈ క్రింది వారిలో శాతవాహనులకు సామంతులు కాని వారు?
1. ఇక్ష్వాకులు 2. శాలంకాయనులు
3. పల్లవులు 4. వేంగిచాళుక్యులు

10. శ్రీశాంతములునిచే స్థాపించబడిన ఇక్ష్వాకురాజ్యమునకు రాజధానీ నగరము
1. నాగార్జునకొండ 2. శ్రీపర్వతము
3. విజయపురి 4. ధరణికోట

11. ఇక్ష్వాకుల లేదా శ్రీపర్వతీయుల పతనానికి కారకులెవరు?
1. పల్లవులు 2. శాలంకాయనులు
3. చాళుక్యులు 4. ఆనంతగోత్రికులు

12. ఈ క్రింది వానిలో ఇక్ష్వాకులకు సంబంధముకానిదేది?
1. వీరి శాసనములో ప్రాకృత, సంస్కృత భాషలు వాడిరి.
2. వీరు బౌద్ధమతమును, వైదికతమును పోషించగా రాణులు ఎక్కువగా బౌద్ధమతమును పోషించిరి.
3. కృష్ణానదీలోయ ప్రాంతమును పరిపాలించిరి
4. వీరి రాజధానీ నగరము ధరణికోట

13. మొదటి వీరపురుషదత్తుడు బౌద్ధమతమును స్వీకరించినట్లు శైవమతమును నిరసించినట్లు తెలుపు ఆధారము?
1. శాసనములు
2. సారస్వతగ్రంథములు
3. నాణెములు
4. నాగర్జునకొండలో దొరికిన శిల్పము

14. వీర పురుషదత్తుడు ఏ రాజవంశానికి చెందినవాడు
1. రాష్ట్రకూటులు 2. వేంగి చాళుక్యులు
3. ఇక్ష్వాకులు 4. శాలంకాయనులు

15. శకరాకుమార్తెయైన రుద్రభట్టారికమ వివాహమాడిన ఇక్ష్వాకురాజు ఎవరు?
1. మొదటి శాంతములుడు
2. మొదటి వీరపురుషదత్తుడు
3. రెండవ శాంతములుడు
4. రెండవ వీరపురుషదత్తుడు

16. మాంధాత (చక్రవర్తి) లక్షణములు కలిగిన శిల్పము ఎచ్చట దొరికినది?
1. నాగార్జునకొండ 2. జగ్గయ్యపేట
3. అమరావతి 4. ధరణికోట

17. సతీసహగమనము అను సాంఘీక దురాచారము ఇక్ష్వాకులు కాలము నందు వాడుకలో గలదు. దీనికి ఆధారమేమి?
1. శాసనములు 2. నాణెములు
3. సారస్వత ఆధారములు
4. నాగార్జునకొండలో దొరికిన శిల్పము

18. ఇక్ష్వాకులకాలములో ఏ బౌద్ధమతము బహుళప్రచారము నందుండెను?
1. మీనాయానము
2. మహాయానము
3. వజ్రాయనము
4. మహాసాంఘీకము

19. ఇక్ష్వాకులు పెక్కు దేవాలయములు నిర్మించి ఆంధ్రదేశ వాస్తు చరిత్రలో నూతన ఆధ్యాయమును ప్రారంభించిరి. వీరు కట్టించిన దేవాలయములు ఎక్కడ గలవు?
1. నాగార్జునకొండ 2. అమరావతి
3. ధరణికోట 4. జగ్గయ్యపేట

20. ఇక్ష్వాకుల కాలమునాటి శిల్పసంపదను సేకరించి దానిని ఒక వస్తుప్రదర్శనశాలలో భద్రపరిచిరి. దానిని ప్రస్తుత ద్వీపవస్తు ప్రదర్శనశాల అని అనెదరు. ఇది ఎచ్చట గలదు?
1. హైదరాబాద్ 2. విజయవాడ
3. అమరావతి 4. నాగార్జునకొండ

21. ఈ క్రింది వాటిలో ఇక్ష్వాకుల కాలములో నిర్మాణము కాని దేవాలయము ఏది?
1. అష్టభుజస్వామి ఆలయము
2. పుష్పభద్రస్వామి ఆలయము
3. హరితీ ఆలయము
4. కపోతేశ్వర ఆలయము

22. నాగార్జునకొండలో త్రవ్వకములు జరిపిన మరియు ప్రఖ్యాతి గాంచిన ఆంధ్ర పురావస్తు శాస్త్రవేత ఎవరు?

appsc group.blogspot.com

1. ఆర్. సుబ్రహ్మణ్యం
2. ఎస్.ఆర్. రావు
3. బి.ఎన్. శాస్త్రి
4. ఎన్. వెంకటరమణయ్య

23. బృహత్ పాలయానుల చరిత్రకు ఆధారము
1. అమరావతి శాసనము
2. కొండముడి శాసనము
3. చెజెర్ల శాసనము
4. కోదూరు శాసనము

24. బృహత్‌పాలయానుల రాజధాని
1. అమరావతి 2. ధరణికోట
3. కోదూరు 4. నాగార్జునకొండ

25. ఈ క్రింది వారిలో బృమత్‌పాలయాన రాజెవరు?
1. దామోదరవర్మ 2. అత్తివర్మ
3. జయవర్మ 4. సర్వవర్మ

26. శాలంకాయనులు పరిపాలించిన ప్రాంతము
1. నాగార్జునలోయ
2. కృష్ణానదీలోయ
3. వేంగీ ప్రాంతము
4. గోదావరి లోయ

27. గుప్తచక్రవర్తి యైన సముద్రగుప్తుని చేతిలో ఓడిపోయిన శాలంకాయన రాజు ఎవరు?
1. సింహవర్మ 2. మహేంద్రవర్మ
3. హస్తివర్మ 4. నరసింహవర్మ

28. ఇక్ష్వాకుల రాజముద్రికపై కనిపించు చిహ్నమేమి?
1. సింహము 2. నంది
3. వరాహము 4. బాణము

29. శాలంకాయనుల రాజముద్రికపై కనిపించు చిహ్నమేమి?
1. నంది 2. సింహము
3. బాణము 4. వరాహము

30. శాలంకాయనుల కులదేవత ఎవరు?
1. శివుడు 2. చిత్రరథస్వామి
3. విష్ణువు 4. అనంతశాయి

31. శాలంకాయనుల శిలా-తామ్ర శాసనములలో ఉపయోగించిన భాష
ఎ. ప్రాకృతము బి. సంస్కృతము
సి. ఆంధ్రము డి. ఖరోష్ఠి
1. ఎ,బి,సి 2. ఎ,బి
3. బి,డి 4. బి,సి,డి

32. సముద్రగుప్తుడు దక్షిణ దేశ తూర్పు కోస్తా ప్రాంతముపై దాడిచేసి 12 మంది రాజులను ఓడించెనని తెలుపు ఆధారము?
1. ఈరన్ శాసనము
2. ఐహోలి శాసనము
3. అలహాబాద్ శాసనము
4. వేంగీ శాసనము

33. జగ్గయ్య పేటలో లభ్యమైన మాంధాత శిల్పము దేనిని సూచించుచున్నది?
1. ఇక్ష్వాకుల రాజ్యాధిపత్యము
2. దైవాంశ సంభూత రాచరికము
3. చక్రవర్తుల సార్వభౌమాధికారము
4. చక్రవర్తి లక్షణముల తెలుపు శిల్పము

34. శాతవాహన సామంతులలో ఒకరు ఆనంద గోత్రీకులు. వీరు ఏ ప్రాంతమును పాలించిరి?
1. వేంగి మండలము
2. పంటనాడు
3. ఏరువనాడు
4. కమ్మనాడులో ఒక ప్రాంతము

35. ఆనందగోత్రీకుల మతము
1. శైవమతము 2. వైష్ణవ ఆలయము
3. బౌద్ధమతము 4. చార్వాకమతము

36. ఆనందగోత్రకుల ప్రాపులో చేజెర్లలో నిర్మితమైన దేవాలయమేది?
1. శైవ ఆలయము
2. వైష్ణవ ఆలయము
3. హరిత దేవాలయము
4. కపోతేశ్వర దేవాలయము

37. ఆంధ్రదేశములో గుహాలయ వాస్తు ప్రారంభించినదెవరు?
1. శాతవాహనులు 2. చాళుక్యులు
3. శాలంకాయనులు 4. విష్ణుకుండినులు

38. విష్ణుకుండినుల ప్రాపులో ఆవిర్భవించిన గుహాలయములు ఆంధ్రదేశములో ఎక్కడ గలవు?
ఎ. ఉండవల్లి బి. మొగల్రాజపురం
సి. బేతంచెర్ల డి. మండగపట్టు
1. ఎ,బి,సి 2. బి,సి
3. సి,డి 4. ఎ,బి

39. భారతీయ వాస్తు చరిత్రలో చేజర్లలోని కపోతేశ్వర స్వామి ఆలయము యొక్క ప్రాముఖ్యత ఏమి?
1. ఇది ద్రావిడ వాస్తు శైలిలో నిర్మించబడినది
2. ఇది తొలుత బౌద్ధ చైత్యము
3. బౌద్ధ చైత్యమును శైవ దేవాలయముగా మార్చుట
4. ఇది స్వచ్ఛమైన శైవ ఆలయము

40. శాతవాహన సామంతులైన చాళుక్యులు ఆదిగా ఏ ప్రాంతమును పాలించిరి?
1. పంటనాడు
2. కమ్మనాడు
3. కొరవిదేశము
4. కడప జిల్లాలో కొంత ప్రాంతము

41. చాళుక్యులు ఆంధ్రాప్రాంతమును పాలించినప్పుడు వారి రాజధాని
1. వల్లూరి పట్టణము 2. పుష్పగిరి
3. పెద్దముడియము 4. ముడియము

42. విష్ణుకుండినులు నిర్మించిన అక్కన-మాదన్న గుహాలయములు ఎక్కడ గలవు?
1. విజయవాడ 2. మొగల్రాజపురం
3. గుంటుపల్లి 4. భైరవకోన

43. నరమేధము ను (నరబలులు) ఆంధ్రదేశ చరిత్రలో మొట్టమొదట ప్రారంభించినది?
1. శాతవాహనులు 2. శాలంకాయనులు
3. విష్ణుకుండినులు 4. విజయనగరరాజులు

44. విష్ణుకుండినుల పరిపాలనా వ్యవస్థలో ముఖ్యమైన అంశము?
1. కేంద్రీకృత పరిపాలనా విధానము
2. వికేంద్రీకృత పరిపాలనా విధానము
3. దైవాంశ సంభూత రాచరికము
4. భూస్వామ్య విధానము

45. విష్ణుకుండినుల పరిపాలనా వ్యవస్థలో మంత్రి మండలి ప్రముఖ స్థానమును ఆక్రమించుటయేగాక, రాజనియామక వ్యవస్థగా రూపొందినది. దీని ఫలితముగా రాజ్యాధికారమునకు వచ్చిన రాజు ఎవరు?
1. మొదటి గోవిందవర్మ
2. మొదటి మాధవవర్మ
3. రెండవ మాధవవర్మ
4. ఇంద్రభట్టారకవర్మ

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1.2 | 2.4 | 3.8 | 4.3 | 5.3 |
| 6.3 | 7.1 | 8.2 | 9.4 | 10.3 |
| 11.1 | 12.4 | 13.4 | 14.3 | 15.2 |
| 16.2 | 17.4 | 18.2 | 19.1 | 20.4 |
| 21.4 | 22.1 | 23.2 | 24.3 | 25.3 |
| 26.3 | 27.3 | 28.1 | 29.1 | 30.2 |
| 31.2 | 32.3 | 33.4 | 34.4 | 35.1 |
| 36.4 | 37.4 | 38.4 | 39.3 | 40.4 |
| 41.3 | 42.1 | 43.3 | 44.4 | 45.4 |

appscgroup.blogspot.com